స్వేచ్ఛా దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం । 24 । సెప్టెంబర్ । 2024 । పేజీలు :12

## బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ గా శ్రవణ్ శాస్త్రి



4 లో

## ప్రజల ఆకాంక్ష మేరకే ఎల్కతుర్తి అభివృద్ధికి కృషి

### రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: పలు జిల్లాలను కలుపుతూ ముఖ ద్వారం గా ఉన్న ఎల్కతుర్తిని ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకే జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సుందరీ కరణ, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ జిల్లాలను కలిపే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రాంతాన్ని జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర ప్రతిపాదిత ప్రాంతాలను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, మిగతా 3లో..

పడిపోయిన మేల్ ప్యాసింజర్స్

తొమ్మిది నెలల్లో 6.95 కోట్ల మంది మహిళల ప్రయాణం

మహాలక్ష్మీ పథకానికి వరంగల్ రీజియన్‌లో అనూహ్య స్పందన

మేల్ ప్యాసింబర్స్ సంఖ్య పెంచేందుకు ఆర్టీసి యత్నం



# మగాళ్లూ... బస్సెక్కరూ!

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 23, ప్రభుత్వం అమలు చేసిన ఆర్టిసి మహా లక్ష్మీ పథకా నికి వరంగల్ రీజియన్‌లో అనూహ్య స్పందన లభిస్తోంది. బస్సుల్లో పయనించేందుకు మహిళలతో ఆర్టిసి కళకళలాడు తుంది. దీంతో పురుష ప్రయా ణికులు సంఖ్య తగ్గుతుంది . మహాలక్ష్మీ రాకతో మహిళా ప్రయా ణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆర్డినరి , ఎక్స్ ప్రెస్ బస్సులు మిగతా 2లో..



## నిరుపేదల సంక్షేమం అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

విద్యా , వైద్యం , అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

2 లో

రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





2 లో

## ఉపాధి కల్పనకు సత్వర చర్యలు చేపట్టాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

## రామప్పలో గొల్లాల గుడిని సందర్శించి ధ్వంసమైన శిల్పాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



2 లో



## ఉపాధి కల్పనకు సత్వర చర్యలు చేపట్టాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: పరకాల నియోజకవర్గ పరిధిలో యువతకు, మెగా టెక్స్టైల్ పార్కు కోసం భూములిచ్చిన వారికి ఉపాధి కల్పించేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో పరకాల నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో సంగెం, గీసుకొండ తో పాటు ఇతర మండలాల స్థానికులకు ఉపాధి కల్పన, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు టెక్స్టైల్ పార్కు కోసం భూములు ఇచ్చిన వారి నుండి మొత్తం 3836మంది ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నారని వారికి వివిధ సంస్థలలో ఉపాధి కల్పనకు పూర్తిస్థాయి నివేదికను అధికారులు రూపొందించాలన్నారు. ఉపాధి కల్పనపై రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలన్నారు. వివిధ పరిశ్రమల్లో విడతల వారిగా ఉపాధిని కల్పించాలన్నారు. 18 నుండి 35 ఏళ్ల వయసు వారికి ముందుగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆ తదుపరి మిగతా వయసుల వారికి ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వివిధ ఉపాధి అవకాశాలకు వచ్చిన దరఖాస్తులలో అర్హతలను ముందుగా పరిగణనలోకి తీసుకొని వారి జాబితాను సిద్ధం చేస్తే వివిధ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మార్గం సుగమమౌతుందన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ టెక్స్టైల్ పార్కులో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో సెట్విన్ ఎండి మన్మోహన్, పరిశ్రమలు, ఉపాధి కల్పన, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య సేవలు

### పి హెచ్ సి వైద్యాధికారి నాగరాణి



మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ): వర్షాకాల ప్రభావ పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్యశాఖ వైద్యధికారిని డాక్టర్ పి నాగరాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజన్ వ్యాధులు అనగా మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పిల్లలు వేడి వేడి ఆహార పదార్థాలు తినాలని, చేతులను శుభ్రంగా కడుకో వాలని ,దోమలు కుట్టకుండా జాగ్రత్తలు వహించాలని విద్యార్థులకు సూచిం చారు.గ్రామాలలో ప్రజలకు డ్రైడే పాటించి, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, డ్రమ్ముల లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, లార్వాన్ని నిర్మూ లించాలని తెలుపారు . ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. మొగుళ్ళపల్లి పిహెచ్సి ఆధ్వర్యంలో నిరంతరం వైద్య సేవలు ఉంటాయని తెలిపారు. అలాగే మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో ఉచిత శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు పరీక్షలు చేప ట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి ,సూపర్వైజర్ సునీత,జమున, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, స్వరూప, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# మగాళ్లూ.... బస్సెక్కరూ !

మొదటి పేజీ తరువాయి..

కళకళలాడుతున్నాయి. ఉచిత ప్రయాణ సౌకర్యం రావడంతో మహిళలు ఉపాధి పనులు, శుభకార్యాలు , పుణ్య క్షేత్రాల సందర్శనలు, నిత్యావసర సరకుల కొనుగోలు, ఆసుపత్రులకు వెళ్లేందుకు సద్వినియోగం చేసుకుంటు న్నారు. మహాలక్ష్మి పథకానకి ప్రభుత్వమే నిధులు అందచేస్తుంది. దీంతో మహాలక్ష్మి పథకానికి ముందు ఉన్న ప్రయాణికుల లెక్కలు ఇప్పు డు పూర్తిగా తారుమారయ్యాయి. ఉదయం , సాయంత్రం రద్దీ వేళల్లో బస్సు ల్లో ప్రయాణం ఇబ్బందిగా మారుతుంది. దీంతో పురుష ప్రయాణికుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఒకప్పుడు బస్సులో మూడొంతలు మగ ప్రయాణికులతో కనిపించే రద్దీ ఇప్పుడు మహిళలతో నిండుగా పరుగులు తీస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణం సదుపాయం కల్పించడంతో ఆర్డిసి ఆదా యం పెరిగింది. కానీ ప్రభుత్వం రియింబర్స్ రూపంలో చెల్లిస్తుండడంతో ఆర్డిసికి నగదు రూపంలో వచ్చే ఆదాయం పడిపోయింది. రోజు వారి అవసరాలు, బస్సుల నిర్వహణ , సిబ్బందికి ప్రోత్సా హకాలు వంటివి అందచేసేందుకు నగదు అవసరం . అందుకే ప్రతి డిపో లో రోజు కు నగదు టార్గెట్ పెడుతున్నారు. దీంతో టికెట్ కొనుగోలు చేసే ప్రయాణికుల సంఖ్యను పెంచుకొ నేందుకు ఆర్టిసి వినూత్న పంథాలో ముందుకు వెళ్తోంది. ప్రతి డిపోకు రోజు కు ఆదాయమే లక్ష్యంగా కండక్టర్లను కార్మోన్ముఖులను చేస్తోంది. యాజమాన్యం ఒత్తిడి కారణంగా మగ ప్రయాణికుల సంఖ్య ను పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రధాన బస్టాపుల్లో బస్సుల కోసం ఎదురు చూసే మగ ప్రయాణికులను బస్సెక్కండి అంటూ అహ్వానించడం అసక్తికరమైన పరిణామం.

#### మహాలక్ష్మి కళ...

మహాలక్ష్మి పథకానికి ముందు ఉన్న ప్రయాణికుల లెక్కలు ఇప్పుడు పూర్తిగా తారుమార య్యాయి. బస్సుల్లో మూడొంతల ప్రయాణికులు మహిళలే ప్రయాణిస్తున్నారు. చివరకు మొదటి ప్రవేశ ద్వారం పుట్ బోర్డు సైతం మహిళలతో కిటకిటలాడుతుంది. ముఖ్యంగా ఉదయం ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, స్కూళ్లు కాలేజీలకు వెళ్లే విద్యా



ర్థులు, అధ్యాపకులు, వ్యాపారులు తదితర వర్గాలతో బస్సుల్లో రద్దీ ఉం టుంది. సాయంత్రం తిరిగి ఇళ్ల కు వెళ్లే సమయంలోనూ బస్సులు కిక్కి రిసి ఉంటాయి. మరో వైపు మహిళా ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో సాధారణ ప్రయాణికుల సీట్లు సైతం వారితోనే నిండిపోతు న్నాయి. కొన్ని సార్లు బస్సుల్లో నిల్చోవడం కూడా కష్టంగా మారుతుం దనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతుంది. ప్రతి 100 మంది ప్రయాణికుల్లో 69 మంది మహిళలే ఉంటున్నారు.

#### సొంత వాహనాల వినియోగం...

మరో వైపు ఆర్డిసి అధికారుల అంచనాల మేరకు మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తరువాత పెరిగిన మహిళా ప్రయాణికుల రద్దీ తో మగవారు సొంత వాహనాల వినియోగం వైపు మళ్లారు. ద్విచక్ర వాహనాల సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ పరిణామాన్ని దృష్టిలో ఉంచుకొని పురుష ప్రయాణికుల సంఖ్యను పెంచుకొనేందుకు ఆర్టిసి వినూత్న ప్రయాణాలకు సిద్దం అవుతుంది.

## నిరుపేదల సంక్షేమం

# అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

వరంగల్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: నిరుపేదల సంక్షేమం , అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ పట్టణంలోని ఎల్బీ నగర్ క్రిస్టల్ గార్డెన్ లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొనివరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాలకు చెందిన 454 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 97 లక్షల 96 వేల 308 రూపాయల సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, వైద్యం, అభివృద్ధి, సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుండి డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులను ప్రతి కుటుంబానికి అందించనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, 104, 108 వాహనాల ద్వారా లక్షల మంది ప్రాణాలను రక్షించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ పై ప్రత్యేక దృష్టి సారించిహైదరాబాద్ కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయుటకు బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారని తెలిపారు.2050 వరకు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తున్నామని, ఫార్మా సిటి, ఐటి సర్వీసెస్, మా న్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకో టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని చెప్పారు. వరంగల్ నగరం ఇన్నర్ రింగ్ రోడ్డు , ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడుతున్నామని, వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. కోటి మంది





మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నదని అందులో భాగంగా వరంగల్ నగరంలో కూడా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని, స్వేచ్ఛ కు ప్రాధాన్యత ఇస్తూ, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామన్నారు. రెండు పడకల గదుల ఇళ్లను కూడా అర్హులకు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్లు నాగేశ్వరరావు, ఇక్బాల్, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్, సురేష్ జోషి ముష్కమల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ, సోమిశెట్టి ప్రవీణ్, బాల్నే సురేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్23,మేజర్ న్యూస్(సూర్య): గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అధికారులు త్వరగా వాటి సమస్యను పరిష్కరించాలని అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రజావాణిలో రెవెన్యు 32, వ్యవసాయ శాఖ 09, మహబూబాబాద్ మునిసిపాలిటీ 11, గ్రామీనాభివృద్ధి 04 లతో పాటు వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన మొత్తం (133) దరఖాస్తులను ఆయా శాఖ అధికారులు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ ప్రజావాణీ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, అడిషనల్ డి.ఆర్.డి.ఎ జయశ్రీ, సూపరిండెంట్ మదన్ మోహన్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి కొనసాగుతున్న ఆర్థిక సహాయం



ఇనుగుర్తి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తిలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు మురళీ మోహన్ కుటుంబానికి పలువురు వ్యక్తుల నుండి రోజురోజుకీ ఆర్థిక సహాయం కొనసాగుతూనే ఉంది.దీనిలో భాగంగా ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయురాలు రూపా రాణి మరియు వారి ఉపాధ్యాయ బృందం మురళీ మోహన్ కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సాయం చేయగా,గండు నాగన్న,నవనందుల శ్రీను మరియు బొబ్బిలి మహేందర్ ఆధ్వర్యంలో వారి మిత్ర బృందం నుండి మరియు పలువురు వ్యక్తుల నుండి వచ్చిన నగదును మొత్తం 25 వేల రూపాయలను సోమవారం ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గంజి వీరేందర్ రెడ్డి,చిన్నాల వెంకన్న మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్ష మేరకే ఎల్కతుర్తి అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి..

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రతిపాదిత జంక్షన్ నిర్మాణ స్థలంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రాంతం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని మంత్రి ఉన్నదా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ముఖద్వారంగా ఎల్కతుర్తి మండల కేంద్రం ఉందన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధికి చర్యలు చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్ తో పాటు అంబేద్కర్ చౌరస్తా, హనుమకొండ, కరీంనగర్, హుస్నాబాద్, సిద్దిపేట రోడ్లను కలుపుతూ ఉన్న ఈ ప్రాంతంలో ఎవరికి ఇబ్బందులు లేకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడే





విధంగా సౌలభ్యాలను, ఈ ప్రాంతంగా ఉండే వెళ్లే ప్రయాణికుల కోసం తన సూచనల మేరకు ఆహ్లాదకరమైన కూడలిగా తీర్చిదిద్దేందుకు కుడా బాధ్యతలు చేపడుతుందన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రాన్ని హనుమకొండ ముఖ ద్వారం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం అందరూ సహకరించాలని కోరారు. అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించామని పేర్కొన్నారు. ఇందుకు అందరు సలహాలను, సూచనలను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించినట్లయితే ఇక్కడ పారిశ్రామికంగా ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరచడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందని, ఉన్నతీకరించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కను నాటారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవోవెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి లతొ కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక





దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగారెవిన్యూ శాఖ – 34 పెన్షన్లు – 6ఇందిరమ్మ ఇళ్ల – 2రుణాలు మంజూరు –6ఇతర శాఖలకు సంబంధించినవి – 25మొత్తం 73 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని, సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షులుగా ఈర్ల రాజేందర్

కాశిబుగ్గ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: గ్రేటర్ వరంగల్ 14వ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఈర్ల రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సోమవారం ఎన్టీఆర్ నగర్ గ్రామ కమిటీ హాల్ వద్ద కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ తో పాటు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా ఈర్ల రాజేందర్ గౌరవ అధ్యక్షునిగా ఈర్ల రాజు, ఉపాధ్యక్షులుగా ఆర్మూర్ కుమార్, బొల్లం రవి, ఓర్సు అంజయ్య ప్రధాన కార్యదర్శిగా పిట్ట నగేష్ సహాయ కార్యదర్శులుగా పోతరాజు ప్రవీణ్, కొమ్ము వినయ్, కోశాధికారిగా ల్యాగల బిక్షపతి ప్రచార కార్యదర్శిగా సంకేసి వీరస్వామి, నిడుకొండ రాజబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**కాంగ్రెస్ మహిళా కమిటీ**

అధ్యక్షురాలుగా ఎస్కే సైజాజి, ఉపాధ్యక్షురాలు ఎండి నజీమా, బొల్లం భాగ్య, ప్రధాన కార్యదర్శిగా మారుపాటి ఏలేంద్ర, సహాయ కార్యదర్శి గా తౌటిరెడ్డి పుష్ప, భూతం రజిత, కోశాధికారి దుర్సోజు రేవతి, ప్రచార కార్యదర్శిగా ధరావతు పిరమ్మ,బోద్దుల సరిత, ఉడుత త్రివేణి, నోనవతు రమ్య, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కస్తూరి భరత్, ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీకాంత్, జక్కుల ప్రశాంత్, తరాల ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శి బొజ్జ కిరణ్, సహాయ కార్యదర్శిగా గోదాసి పూర్ణచందర్, ఎండి అస్లాం , కోశాధికారిగా పిట్ట సుధీర్ , ప్రచార కార్యదర్శి గవ్వ అక్షయ్, ఆర్గనైజర్ నాటకం రజినీకాంత్, సోషల్ మీడియా ఎండి జావిద్, కార్యవర్గ



సభ్యులు ఎన్నుకున్నారు.

# బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ గా శ్రవణ్ శాస్త్రి



నెక్కొండ, సెప్టెంబర్ 23: వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన ఇంటర్నేషనల్ అస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత బూర్గుపల్లి శ్రవణ్ శాస్త్రికి హిందూ దేవాలయాలు, అధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనంలో బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ అవార్డు ప్రధానం చేశారు. తమిళనాడులోని తిరువన్నామలై లో ఆదివారం ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్, స్పిరిచువల్ ఆస్ట్రాలజర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, జ్యోతిష వాస్తు బ్రహ్మ శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందగా సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. స్పిరిచువల్ ఆస్ట్రాలజర్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ విశ్వనాథన్ ఆధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో అరుణాచలక్షేత్ర ఆధ్యాత్మిక గురువు ఆనంద లింగేశ్వర స్వామి, తెలంగాణ పురోహిత అర్చక సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ కృష్ణమూర్తి తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఆధ్యాత్మిక ,వేద జ్యోతిష, వాస్తు రంగాలలో నిష్ణాతులై లబ్ద ప్రతిష్టులుగా పేరొందిన పలువురు ప్రముఖులను సత్కరించగా అదే వేదికపై వేద జ్యోతిషంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న శ్రవణ్ శాస్త్రికి అరుదైన గౌరవం ,అవకాశం దక్కింది. 'గ్రహ దోషాలు-.అధ్యాత్మిక పరిష్కారాలు' అనే అంశంపై పరిశీలనాత్మక పత్రం సమర్పించి ప్రసంగించేందుకు అవకాశం ఇవ్వడంతో పాటు బెస్ట్ సైంటిఫిక్




ఆస్ట్రాలజర్ అవార్డుతో సత్కరించారు. 2006-08 సంవత్సరంలో హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంఏ జ్యోతిషం అభ్యసించి స్నాతకోత్తర పట్టా అందుకున్న శ్రవణ్ శాస్త్రి(శ్రవణ్ కుమార్) ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే జ్యోతిషంపై అభిరుచితో ప్రొఫెషనల్



ఆస్ట్రాలజర్ గా సేవలందిస్తున్నారు. గతంలో 'వివాహ సమయం -జ్యోతిష ప్రభావం' అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని తెలుగు విశ్వవిద్యాలయానికి సమర్పించగా ,ఇటీవల వ్యక్తిగత సమస్యలు -జ్యోతిష్య పరిష్కారాలు,అధ్యాత్మిక మార్గాలు (స్పిరిచువల్ రెమెడీస్) అనే అంశంపై పరిశీలన సాగిస్తున్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్ సోమవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ తమిళనాడులో జరిగిన ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనం లో తనకు లభించిన గుర్తింపు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ గా తనకు లభించిన అవార్డు తనపై బాధ్యత మరింత పెంచిందని అన్నారు. జ్యోతిష వాస్తు రంగంలో తనను ప్రోత్సహిస్తున్న గురువులకు ఈ సందర్భంగా పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.











## కోట గుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం, సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ గోశాల గోమాతలకు వరంగల్ కు చెందిన జన్ను పవన్ కళ్యాణ్, ఎన్నమల్ల తరుణ్ లు సోమవారం దాన బస్తాలను అందజేశారు. మొదట స్వామివారికి వారు రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన పవన్ కళ్యాణ్, తరుణ్ లకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# వైన్స్ షాపులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన: రామిళ్ళ రాజబాబు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ పరిధిలోని కాటారం, మహాదేవపూర్, పలిమేల, మహ ముత్తారం, మల్హర్ మండలాలలో గల మద్యం దుకాణాలు సిండికేట్ గా మారి అధిక ధరలకు విక్రయించడమే కాకుండా, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ సామాన్యుల రక్తం తాగుతూన్నారని కాటారం మండలానికి చెందిన సామాజిక కార్యకర్త రామిల్ల రాజబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ప్రజావాణిలో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. డివిజన్లోని ప్రతి మద్యం దుకాణాల నుంచి బెల్ట్ షాపులకు దర్జాగా అదనంగా 20 రూపాయల నుంచి 30 రూపాయల వరకు అమ్మకాలు కొనసాగించడం వల్ల సామాన్యులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. తాజాగా కాళేశ్వరం మద్యం దుకాణాలలో కల్తీ జరిగి అపరిశుభ్రమైన బీర్లు అమ్మకాలు చేశారని బాధితులు అక్కడి దుకాణ యజమానులతో మొరపెట్టుకున్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులలో చలనం రాకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సత్వరమే స్పందించి మద్యం దుకాణాల అక్రమాలు అరికట్టాలని రామిల్ల రాజబాబు కోరారు. బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం ఆమ్యామ్యాలకు ఆశపడి అధికారులు చూసి చూడనట్టు ఉండటం వల్ల, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నాయని అన్నారు. నాణ్యమైన సరుకు అందుబాటులో ఉంచాలని, సామాన్యులు దినసరి కూలీలు తాగే ఓసి, ఐబి బ్రాండ్ విస్కీలను అందుబాటులో ఉంచాలని రామిల్ల రాజబాబు జిల్లా కలెక్టర్ కు విన్నవించిన వినతి పత్రంలో కోరారు.



# ప్రజావాణి అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆర్డీవో కృష్ణ వేణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డిలు పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యల పై ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి లో మొత్తం 149 దరఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గీసుకొండ మండలం ఊకల్ గ్రామానికి స్టేట్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ అందుకు కారణమైన అధికారులను అభినందించారు.జిల్లాలోని ప్రతి గ్రామం





క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని, ప్లాస్టిక్ నిర్మూలన జిల్లా గా మార్చుటకు మండలాల ప్రత్యేక అధికారులు , సంబంధిత సిబ్బంది కృషి చేయాలని అన్నారు. విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిం దిగా రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్ష మేరకు సంబంధిత శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించినట్లయితేచాలా కంప్లైంట్ వస్తున్నాయని, వాటిని సరిచేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు . పిల్లల కోరిక మేరకు హాస్టల్స్ లో గ్రంథాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని, అవసరాన్ని బట్టి హాస్టల్స్ లో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య పరిరక్షణ విషయంలో హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాల్ ప్రత్యేక చొరవ చూపాలని ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రామప్పలో గొల్లాల గుడిని సందర్శించి ధ్వంసమైన శిల్పాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



వెంకటాపూర్(రామప్ప) సెప్టెంబర్ 23 మెజార్ న్యూస్ సూర్య: సోమవారం వెంకటపూర్ మండలంలోని రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, గొల్లాల గుడిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు అభివృద్ధి పనులలో వేగం పెంచి , ఏరియా మ్యాపింగ్ సర్వే చేసి, బౌండ్రి పిల్లర్ ఫిక్స్ చేయాలని, కెనాల్ కు సంబంధించిన ఏరియా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అంతకుముందు కలెక్టర్ రామప్ప ఉపాలయాల్లో ఒక టైన గొల్లాల గుడిని సందర్శించి గుడి పైకప్పు, దెబ్బతిన్న శిఖరం, పైకప్పులో విక సించే తామరపువ్వు గుర్తుతో ఉన్న పూర్తిగా ధ్వసమైన శిల్పాన్ని అయిన పరిశీలించారు. దేవాలయం పూర్తి వివరాలు పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయములో ధ్వంసమైన శిల్పం, పువ్వు అన్ని డాక్యుమెంట్ చేయాలని, రాత్రి కాపలదారుని ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పురావస్తుశాఖ అధికారి మల్లేశం, ఇర్రిగేషన్ డి ఈ రవీందర్, తహసిల్దార్ సదానందం, ఎంపి డి ఓ రాజు, ఆర్ ఐ, పంచాయితి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ పోషకాహారం పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్): తల్లి, బిడ్డలకు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమవేశ మందిరం లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణలో భాగంగా జిల్లా స్థాయి లో పర్యవేక్షణ తో కూడిన అనుబంధ పోషకహారం పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ లకు సంయుక్తంగా శిక్షణ కార్యక్రమం నకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని పోషణ లోపంతో ఉన్న పిల్లలును నిరంతరం పర్యవేక్షణ చేయాలనీ సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా మహిళా అభివృద్ధి శాఖ లు రెండు శాఖలు కలిసికట్టుగా పనిచేసి (05)ఐదు సంవత్సరాలు పిల్లల అతి తీవ్ర మరియు తీవ్ర పోషకాహార లోపం మరియు బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించాలని రెండు శాఖల అధికారులకు ఆదేశించారు. పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి పోషకాహారం పై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి స్టేట్ న్యూట్రిషన్ కన్సల్టెంట్ నరసింహ రావు పిల్లల పెరుగుదల పర్యవేక్షణలో భాగంగా పోశాకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారిని ఎస్ ఎస్ ఎఫ్ పి కార్యక్రమంలో భాగం చేసి వారికి అందించాల్సిన పోషకాహార చికిత్స ను వివరించారు. (05) ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల తీవ్రలోప పోషణ, బరువు తక్కువ ఉన్న పిల్లల ఎదుగుదలకు పోషణ ఒక అడ్డంకిగా మారుతుందని, పిల్లలలో పోషకాహార లోపం రూపాన్ని ,రూపుమాపడానికి లేదా తగ్గించడానికి వివిధ అనుబంధ పోషక ఆహార కార్యక్రమాలు రూపొందించబడుతున్నాయని తెలుపుతూ, పిల్లలలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా వయసు ఆధారిత ఎదుగుదలకు సంబంధించిన అభివృద్ధి పెంపొందించడం కొరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్తంగా ఒక సమగ్రమైన కార్యాచరణను గ్రామ పరిధిలో తయారు చేయడానికే, పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకార కార్యక్రమం రూపొందించారని తెలిపారు. అంగన్వాడి కేంద్రం వారిగా గుర్తించబడిన సామ్ పిల్లల జాబితాను రూపొందించి, ఆ పిల్లలకు ఆకలి పరీక్ష , ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ప్రత్యేకమైన ఆహారం అనగా బాలమృతం ప్లస్ ఇవ్వడం జరిగిందని ఈ ప్రక్రియ మంచి ఫలితాలు వచ్చాయని ఈ ట్రైనింగ్ లో తెలిపారు. పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించడం, వారిని బరువు తక్కువగా వర్గీకరించడం , ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అలాగే వారికి హెల్త్ సప్లమెంటరీ అనుబంధ పోషకాహారం ఇవ్వడం, పిల్లలు ఎవరికైనా న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ కు, అవసరమైతే రిఫర్ చేయడం అలాగే అటువంటి పిల్లలకు ఆరు నెలల వరకు ఫాలో అప్, చేయడం మొదలగు విషయాల పైన ఈ ట్రైనింగ్ లో వివరించడం జరిగింది. పల్లె బస్తి దవఖానలో జరిగేవి. ఎచ్ఎస్ఎన్ డి కార్యక్రమం కోసం మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం అలాగే అట్టి కార్యక్రమానికి మండల వైద్యాధికారి పాల్గొనేలా కోఆర్డినేట్ చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు కోఆర్డినేట్ చేసుకొని పిల్లల గ్రోత్ మానిటరింగ్ కొరకు పిల్లల జాబితాను తయారు చేసుకోవాలని అలాగే ఆరోగ్య తనిఖీలు, రిఫర్ వారి జాబితాను తయారు చేయాలని, అటు తరువాత డిశ్చార్జ్ అయిన పిల్లలను ఆరు నెలల వరకు ఫాలో అప్ చేయడానికి హెల్త్ సూపర్వైజర్లు తగిన మద్దతు అందించాలని తెలిపారు. అతి తీవ్రత, తీవ్రలోప పోషణ, బరువు తక్కువగా ఉన్న పిల్లల జాబితాను న్యూట్రిషన్ మరియు హెల్త్ ట్రాకింగ్ సిస్టం నందు డేటాని నమోదు చేయాలని అట్టి వారిపై రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో రెగ్యులర్ గా రివ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఇన్చార్జ్ డిడబ్ల్యుఓ శిరీష, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ విపిన్, సిడిపిఓ లు ప్రేమలత, ముత్తమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



మొగుళ్ళ పల్లి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ): మొగుళ్ళ పల్లి మండలంలోని వేములపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అబ్బోజు మొగిలి కుటుంబానికి వేములపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి , 25 కిలోల బియ్యం అందజేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అన్నివేళలా అండగా ఉంటామని తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగీత వాయిద్య కళాకారుడిగా జిల్లాలో పేరుపొందిన అబ్బోజు మొగిలి మృతి చెందడం కళా రంగానికి తీరని లోటు అని అన్నారు. వేములపల్లి గ్రామంలో బెల్లం కొండా మాదవి శ్యాంసుందర్ రెడ్డి , ఆ రెల్లి రమేష్ గౌడ్ ఇద్దరి కలిసి 75 కిలోల బియ్యం అందజేసి ఆ కుటుంబానికి భరోసాగా నిలిచారు. కార్యక్రమంలో గునిగంటి చిరంజీవి, పాండవుల రవి, బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పథకాన్ని అమలు చేయాలి

### మహబూబాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా

### జిల్లా అధ్యక్షులు - పైండ్ల శ్రీనివాస్



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): చేతి కుల వృత్తుల జీవనోపాధి కోసం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని తక్షణమే అమలు పరచాలని కోరుతూ సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినపత్రం సమర్పించారు. అనంతరం ఓబీసీ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులాల చేతివృత్తుల అభివృద్ధికై మన భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని మహబూబాబాద్ జిల్లాలో తక్షణమే అమలు చేయాలని ఎంఎస్ఎంఇ నిధులను పూర్తిగా చేతి కుల వృత్తుదారులకు ఖర్చు చేసే విధంగా చెరువు చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ యోజన మహబూబా జిల్లా కన్వీనర్ అక్కడ సంపత్, సింగారపు సతీష్ పార్లమెంట్ కో కన్వీనర్, చుక్కల నరేష్ పట్టణ ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శ



పెద్ద వంగర సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్: పెద్ద వంగర మండలం కోరిపల్లి గ్రామానికి చెం దిన గ్రామ మాజీ ఎం పీటీసీ ఎర్ర వెంకన్న బైకుపై వెళ్తున్న సందర్భం లో ప్రమాదం జరుగగా హాస్పిటల్ యందు చికిత్స చేయించుకొని వచ్చి ఇంటి వద్ద ఉన్న విషయం తెలుసుకొని సోమవారం వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల నాయకులు గ్రామ నాయకులు ఉన్నారు.



# రోడ్డును కమ్మేస్తున్న తుమ్మ చెట్లు

## ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన బంగ్లా పల్లి రోడ్డు

మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్( సూర్య ): మండలంలోని బంగ్లా పల్లికి వెళ్లే రోడ్డు మొత్తం తుమ్మ చెట్లు రోడ్డు ను కమ్మేస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొగుళ్ల పల్లి నుంచి వెళ్లే బంగ్లా పల్లి రోడ్డు ఒక సైడు కాలువ మరో సైడ్ పంట పొలాలు ఉండడంతో వాటి ఒడ్డు పక్కన దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఇరువైపులా తుమ్మ చెట్లు పెరిగి వాహనదారులకు ఇబ్బందిగా మారిందని ప్రజలు పేర్కొన్నారు. సింగిల్ రోడ్డు కావడంతో ఎదురెదురుగా ఏదైనా భారీ వాహనం వస్తే, ఎదురుగా వెళ్లే తుమ్మచెట్లను తాగుతూ వెళ్లడం వళ్ల వాటి ముల్లులు తాకే , గీరకపోయి గాయాల పాలైన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు నీడ నిచ్చే చెట్లు అయితే ఉంచొచ్చుగానీ, ప్రజలకు కష్టం కలిగించే తుమ్మ చెట్లను ఉంచడం సరైన ది కాదని వాటిని తొలగించాలని తెలిపారు. నిత్యం విద్యార్థులు, రైతులు, వాహనదారులు ప్రయాణిస్తున్న ఈ రహదారి బాగుండాలంటే తుమ్మ చెట్లను తొలగించాల్సిందని ప్రజలు కోరుతున్నారు.తుమ్మ చెట్ల తో రహదారి చాలా కష్టంగా మారింది.కట్టంగూరి రవీందర్ రెడ్డి గ్రామస్తుడు రోడ్డుకి ఇరువైపులా తుమ్మ చెట్లు పెరిగి సింగల్ రోడ్డును కమ్మేస్తుండడం వల్ల ఈ దారిలో ప్రయాణం చేయాలంటే ప్రజలకు కష్టంగా మారింది.

## శ్లోక కిడ్జ్ ప్లే స్కూల్ విద్యార్థుల అత్యంత ప్రతిభ




మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని సి.వి.రామన్ శ్లోక కిడ్జ్ ప్లే స్కూల్ నుండి ఆదివారం హైదరాబాద్ లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసుఫ్ గూడ లో రాష్ట్రస్థాయిలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో శ్లోక కిడ్జ్ ప్లే స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 9 గోల్ మెడల్స్ 10 సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ జాస్తి ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని. మరియు అమ్మాయిలు క్లిష్ట పరిస్థితులలో తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమణ పేర్ల మరియు కరాటే మాస్టర్ మహమ్మద్ అమీర్ పాల్గొన్నారు. గోల్ మెడల్ సాధించిన విద్యార్థిని విద్యార్థులు హస్వికా శ్రీ, ఐశ్వన్, రోహిత్, సాయి హర్షిత్, సాత్విక్, సృహతి రాజ్, మహేష్, హేతాక్ష నాయక్, సుసన్న, సాక్షిత లకు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## జూనియర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్సీ



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): మహబూ బాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు సందర్శించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి కళాశాలకు నూతన భవనం మంజూరు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులతో ఎమ్మెల్సీ చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మైస శ్రీనివాస్, 18వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, జెర్రిపోతుల వెంకన్న, మంగళంపెల్లి కన్నా, బోనగిరి గంగాధర్, మార్నేని రఘు, ఔలాగర్ శంకర్, కర్పూరపు గోపి, అంబాల శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమఉపాధ్యాయునిగా

# గట్టి కొప్పుల విజయేందర్



దుగ్గొండి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :తెలంగాణ రికగ్నేషన్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ రేకంపల్లి ప్రధానోపాధ్యాయులు గట్టి కొప్పుల విజేందర్ ఎంపికయ్యారు. ఈ అవార్డును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగాఅందుకున్నారు.అవార్డు గెలుచుకున్న విజయేందర్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## రణం కంటే... రాజీ నయం

### పార లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్



మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ): రణం కంటే రాజీనయం అని పార లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలోఈ నెల 28 వ తేదీన నిర్వహించే మెగాలోక్ అదాలత్ విజయవంతం చేయాలని అన్నారు. రాజీ పడదగిన కేసులు,సివిల్ మరియు క్రిమినల్ కేసులు మరియు ఎక్సైజ్,భార్య భర్తల కేసులు యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా కాలయాపన కాకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని, ప్రజల అందరు ద్వేష భావాలను తగ్గించుకుని, కేసుల్లో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని, రణం కంటే రాజీనయం అని తద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బండారి శంకర్,బత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పులి కార్తికేయ



జఫర్ గడ్, సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఉప్పుగల్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న పులి కార్తికేయ ఈనెల 25 నుండి 29 వరకు హర్యానా(ఢిల్లీ) లలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ఉప్పుగల్ కోచ్ ముచ్చ సుధాకర్ రెడ్డి తెలిపారు.సెప్టెంబర్ 14వ తారీఖున హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలురు బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో క్రీడా ప్రతిభను ప్రదర్శించిన పులి కార్తికేయ జాతీయస్థాయికి ఎంపిక చేసినట్లు అని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వీరన్న , ఉపాధ్యక్షులు గాదెపాక అయోధ్య , కోశాధికారి కాటం రాజిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచానికి ఆదర్శం అథ్లెట్ దీప్తి జీవంజి

## కొండా కుటుంబం దీప్తికి అండగా ఉంటుంది

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): మానసిక సామర్థ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, విధిని ఎదిరించి తన శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిన అథ్లెట్ దీప్తి జీవంజి ప్రపంచానికి ఆదర్శమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. సోమవారం అథ్లెట్ దీప్తి, ఆమె కుటుంబ సభ్యులు కొండా మురళీధర్ రావు ను హైదరాబాద్ లోని ఎంపి ఎమ్మెల్యేస్ కాలనీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ





సందర్భంగా కొండా మురళీధర్ రావు దీప్తి సాధించిన కాంప్య పతకాన్ని తన స్వహస్తాలతో ఆమెకు అలంకరించి అభినందించారు. ఇంటలెక్చువల్లీ ఇంపెయిర్డ్ కేటగిరీలో మెడల్ గెలిచిన తొలి అమ్మాయిగా దీప్తి చరిత్రకెక్కడం గొప్ప విషయమనీ, ఇదే స్ఫూర్తితో రానున్న ఈవెంట్లలో సత్తా చాటాలని ప్రోత్సహించారు. అండగా కొండా కుటుంబం నిలుస్తుందని అభయమిచ్చారు. పారా ఒలంపిక్స్ లో విజయాన్ని సాధించి రికార్డు నెలకొల్పినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీప్తి స్వస్థలమైన వరంగల్ జిల్లాలో కేటాయించిన భూమి సకాలంలో అందే దిశగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని మురళీధర్ రావు వారికి స్పష్టం చేశారు

# ఆలయ నిర్మాణ అనుమతుల కోసం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును కలిసిన దేవాలయ కమిటీ సభ్యులు

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 23 (సూర్య ); యూసుఫ్ గూడలోని శ్రీ విజయ దుర్గా పోచమ్మతల్లి దేవాలయం పునర్నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ నూతనంగా ఎన్నికైన దేవాలయ కమిటి సభ్యులు సోమవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మురళీధర్ రావు కు దేవాలయంలో తీసుక రానున్న మార్పుల గురించి వివరించారు. ఆగమ శాస్త్ర నియమాలకు అనుగుణంగా పునర్నిర్మాణ





పనులు చేపట్టాలని మురళీధర్ రావు కమిటి సభ్యులకు సూచించారు. నూతన కమిటి ఎన్నికైన సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు ధన్యవాదాలు తెలిపారు. దేవాలయ కమిటి మెంబర్లు బండి రాజేందర్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, గణేష్, శ్రీనివాస్, ప్రభాకర్, రవి తదితరులు ఈ సందర్భంగా మురళీధర్ రావు ను కలిసిన వారిలో ఉన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరు మార్పును ఉపసంహరించుకోవాలి

## ఆర్యవైశ్యుల డిమాండ్

జఫర్ గడ్, సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:తెలుగు విశ్వవిద్యాలయానికి ఉండబడిన పొట్టిశ్రీరాములు పేరును రాష్ట్రప్రభుత్వం తొలగించడం సమంజసం కాదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పేరు మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకొనిపొట్టిశ్రీరాములు పేరును యథాతదంగా ఉంచాలని డిమాండ్ చేస్తూ మండల ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి తహసీల్దార్ కు వినతీపత్రం అందచేసారు.అనంతరం జిల్లా, మండల స్థాయి ఆర్యవైశ్య సంఘం నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి,రేవూరి రమేష్ మాట్లాడుతూ దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం చూపిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని వారు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపి ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లోనితెలుగు విశ్వవిద్యాలయంనకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టడం జరిగిందన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములుపేరు మార్చి,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసిందని వారు విమర్శించారు. ఆర్యవైశ్యుల ఆగ్రహానికి గురికాకముందే



ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ర్యాలీలో బజ్జూరి మణికాంత్, గందె సీతారాములు, పాలకుర్తి రాజయ్య, అంచురి యుగంధర్ గందె సోమన్న. బజ్జూరి సంతోష్, బోనగిరి శ్రావణ్ కుమార్, శ్రీధర్. సుధీర్ దొడ్డరాజు వేణుగోపాల్ వెంకన్న. శ్రీను. హరి శంకర్ .అమర్ నాగరాజు. సతీష్ సుధాకర్ విజయ్ పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు లను డ్రైడేను పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య): అంబేద్కర్ నగర్ సబ్ సెంటర్ ఆకుల లక్ష్మయ్య నగర్ కాలనీ యందు నిర్వహించిన మెడికల్ క్యాంపును మరియు డ్రైడే ను పరిశీలించి ఈ సందర్భంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని డ్రైనేజీ లను పరిశీలించి మురుగు నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని దోమలు అభివృద్ధి చెందకుండా తిమోపస్ చల్లించడం జరిగినది ప్రజలకు ఆరోగ్య విద్య బోధించి శుభ్రంగా ఉండేలా చూడాలని కోరడం జరిగింది అలాగే 42 మందిని పరీక్షించి మందులు ఉచితంగా అందజేయడం జరిగింది అలాగే 2 రక్తపూతలు తీసి టీ హబ్ కి పంపించడం జరిగింది. అలాగే బోదకాలు వలన బాధపడే వారిని ఏరియా ఆసుపత్రికి పంపించాలని అలాగే ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ కి అప్లై చేయాలని కోరినారు మరియు గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి వంట గదిని పరసాల పరిశుభ్రతను పరిశీలించి బాగా వండిన ఆహార పదార్థాలను పిల్లలకి అందించాలని అలాగే వాష్రూమ్లను శుభ్రపరచాలని సంబంధిత డిప్యూటీ వార్డెన్ కు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి దీపిక ఏ ఏ ఎన్ ఎం అరుణ ల్యాబ్ టెక్నీషియన్ రాజేందర్ ఆశ నాగలక్ష్మి సి హెచ్ ఓ రవీందర్ డిపిఎమ్ఓ బాల్య డిప్యూటీ వార్డెన్ వీరులాల్ ఏఎన్ఎం స్వర్ణ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సమ్మయ్య తదితరులు ప్రజలు పాల్గొన్నారు

# వెన్నెల ఉమరాణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ



జఫర్ గడ్, సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల కేంద్రంలో వి ఆర్(వెన్నెల ఉమరాణి) ఫౌండేషన్ అధ్వర్యంలో ఫౌండేషన్ కన్వీనర్ మోలుగూరి యాకయ్య గౌడ్ మండల ప్రజలకు గొడుగులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన చిన్ననాటి స్నేహితులు స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, భారతమ్మ దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ వి ఆర్ ఫౌండేషన్ సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకువాలని, ఫౌండేషన్ సేవలు ఒక పాలకుర్తిలోనే కాకుండ జాఫర్ గడ్ మండలంలో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఫౌండేషన్ కన్వీనర్ మోలుగూరి యాకన్న గౌడ్ ఆయన అభినందించారు. వి ఆర్ ఫౌండేషన్ తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు మొగుళ్ళ కుమార్ గౌడ్ లకావత్ సురేష్ యూత్ కాంగ్రేస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తాటికాయల రాజేందర్ మండల నాయకులు మామిడాల మధుబాబు పనికిర మోహన్ రాజు కన్న సోమశేఖర్ ఎర్ర నరేష్, సంగ వెంకటనారయణ, మాచర్ల శ్రీనివాస్, యాతం నర్సింహులు తాటికాయల నర్సయ్య ఎండీ అంకూస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించాలి

### బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే ప్రజల నుండి వినతుల స్వీకరణ

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. కార్యక్రమం లో ఎస్ ఈ లు ప్రవీణ్, చంద్ర రాజయ్య , సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేశ్, బయలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ ఓ రమేష్ , డిఎఫ్ఓ శంకర్ లింగం , టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డిసిపి రవీంద్ర ,డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల రూరల్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్: పరకాల మండలం మలక పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొమ్మటి దాసు.దొమ్మటి రాజు.వారి తండ్రి దొమ్మటి సమ్మయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం జరిగింది. సోమవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రగడ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి మరియు మల్లక్కపేట గ్రామ కమిటీ అధ్యక్షులు మనూరి రాజు ,మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి , రాయపర్తి మాజీ ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి , ఏఎంసీ డైరెక్టర్ దాసరి బిక్షపతి ,గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు దోమ్మటి చార్లెస్ ,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని ,మాజీ కౌన్సిలర్ లక్కము శంకర్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు మచ్చ సుమన్ ,దోమ్మటి కృష్ణకాంత్., ఉడుత సంపత్ ,మహమ్మద్ అలీ.,గంగోజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అందించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలో లో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాలకు చెందిన





ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 139 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ స్పందన



ఆత్మకూరు, సెప్టెంబర్ 23,(సూర్య న్యూస్): ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన అన్నారు. సోమవారం డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో ఆత్మకూరు గ్రామపంచాయతీ ఆవరణలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 103 మంది కి ఓ.పి నిర్వహించి అందులో 18 మందికి రక్త నమూనాలు సేకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎవరికైనా జ్వరాలు వచ్చినప్పుడు ఆందోళన చెందనవసరం లేదని డాక్టర్ సలహా మేరకు మందులు వాడితే తగ్గిపోతుందని, వైరల్ ఫీవర్లో విపరీతమైన శరీరం నొప్పులు ఉంటాయని తెలిపారు.అలాగే కుటుంబ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి కోరారు. కాగా గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా.నరసింగరావు, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్);గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి (130) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్



సూచించారు. శివునిపల్లి గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన బొమ్మగల్ల రవి రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించుట గురించిదరఖాస్తుచేసుకున్నారుతొర్రూరు గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన రేగుల సోమయ్య రెవెన్యూ శాఖకు సంబంధించి మస్కూరి (వీఆర్ఏ) వాటాబంది యిస్సాల గురించి దరఖాస్తు చేశారు.రామచంద్రపురం గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన తోకల అశోక్ కోలుకొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 241, 221 కోర్టులో ఉన్నందున ఆ భూమి సర్వే చేయుట తిరస్కరించుట గురించి ఆర్జీ ద్వారా కోరారు. జనగామ మండలం, సాయినగర్ కు చెందిన ఈర్ల కవిత, ఒంటరి మహిళా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్య శ్రీ ఇప్పించుట కొరకు వినతిపత్రం ఇచ్చారు.జనగామ పట్టణంలోని రెండవ వార్డులోని నివాసితులు ఆదర్శ్, హరికృష్ణ, తదితరులు తమ వార్డు నందు మురుగు కాలువ నిర్మాణం, అసంపూర్ణ రోడ్డు గురించి దరఖాస్తు చేసుకున్నారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల కు సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని, ఎస్ఎస్ఆర్ లోని ఫార్మ్ 6, 7, 8 త్వరితగతిన పరిష్కరించాలని, సీఎం ప్రజావాణి, జిల్లా ప్రజావాణి అర్జీలను పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, సిపిఓ ఎల్. శ్రీనివాస్, డిఈఓ రాము, డిఎఓ రామారావు నాయక్, డిపిఓ స్వరూప, ఇంఛార్జి కలెక్టరేట్ ఏఓ మన్సూరి, వివిధ శాఖల జిల్లా అధికారులుపాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యధాతథంగా ఉంచాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేర్లు యధావిధిగా ఉంచాలని మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో డిటి పద్మావతికి వినతి పత్రం సమర్పించారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు.పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, ఏ రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదు. దేశం గర్వించదగ్గ నాయకుడు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యుడు. స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మాగాంధీ. ప్రశంసలందుకు న్నారు. హరిజనోద్దరనే తన లక్ష్యంగా స్వీకరించి హరిజనులకు దేవాలయాల ప్రవేశానికై నిరాహారదీక్ష చేసి సమాజంలో వారి పట్ల ఉన్న వివక్షను రూపుమాపుటకు తీవ్రంగా కృషి చేసి వారి అభ్యున్నతికి పాటుపడ్డారు. ఆ మహనీయుడి జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలయానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు వారి పేరు పెట్టుకొని భావిత రాలకు వారి త్యాగాన్ని తెలియజేస్తూ వారికి సముచిత రీతిలో






గౌరవించుకుం టున్నాము. అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని కమ్యూనిస్ట్ పార్టీ కోరిక ను నెరవేర్చినవారైతే ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసిన వారైతారని కానీ మీరు పేరు మార్పుకు అన్ని రాజకీయ పార్టీలు అంగీకరిస్తే పేరు మార్పు చేయగలమని ప్రకటించడాన్ని యావత్ ఆర్యవైశ్యులు ఖండిస్తున్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయం. అందులో ఎంతమాత్రము సందేహం లేదు. కాని ప్రతాపరెడ్డిని ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యం కాదు. సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం ఏదేని కొత్త ప్రాజెక్ట్కు వారి పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవించాలని అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజెప్పే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరును యధాతథంగా ఉంచాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తరపున మీకు విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో వంగేటి అశోక్ కుమార్ .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ప్రతాపని పాండురంగయ్య రాష్ట్ర కార్యదర్శి ,పొద్దుటూరు గౌరీ శంకర్. రాష్ట్ర ఉపాధ్యక్షులు,నాళ్ల నరసింహారావు. మాజీ జిల్లా అధ్యక్షులు,వేంశెట్టి కిషోర్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బోనగిరి గిరిధర్ గుప్తా. మండల అధ్యక్షులు, యిమ్మడి కృష్ణమూర్తి. పట్టణ అధ్యక్షులు,జంగాల సదాశివుడు, గెల్లి మురళి ప్రతాపని వెంకటేశ్వర్లు , సోమ శ్రీనివాస్,నాళ్ళ వేణుగోపాల్,బబ్బిలి శెట్టి శ్రీను,సోమనాగన్న, చల్ల రామ్మూర్తి, సోమ సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్23,మేజర్ న్యూస్(సూర్య): గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అధికారులు త్వరగా వాటి సమస్యను పరిష్కరించాలని అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రజావాణిలో రెవెన్యు 32, వ్యవసాయ శాఖ 09, మహబూబాబాద్ మునిసిపాలిటీ 11, గ్రామీనాభివృద్ధి 04 లతో పాటు వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన మొత్తం (133) దరఖాస్తులను ఆయా శాఖ అధికారులు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ ప్రజావాణీ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, అడిషనల్ డి.ఆర్.డి.ఎ జయశ్రీ, సూపరిండెంట్ మదన్ మోహన్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో ఈదుల పూస పెళ్లి ప్రజలు

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్(సూర్య): ఈదులపూస పెళ్లి ఒకటవ వార్డులో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలువగానే సిపీఎం పార్టీ శాఖ సభ్యుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కమిషనర్ వెంటనే స్పందించి రేపటి వరకు మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈదులపూస పెళ్లి సిపిఎం పార్టీ శాఖ నిర్మాణ బాధ్యులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. మాట్లాడుతూ ఒకటవ వార్డులో సైడ్ కాలువలలోకి చెత్తాచెదారం మట్టితో కాల్వ నిండడంతో నీరు ఎటు పోక నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుందని అన్నారు అదేవిధంగా దోమలు వాలి డెంగ్యూ లాంటి విష జ్వరాలు వచ్చి మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సైడ్ కాలువలు శుభ్రపరిచి దోమల మందు పిచికారి చేయాలని బ్లీచింగ్ పౌడర్ వేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వీధిలైట్లు చాలా దిక్కుల లేక నాలుగు నెలలు అవుతుంది. వాడ వాడకు రోడ్ల కిరువైపులా గడ్డి చెట్లు మొలవడంతో చీకట్లో కూలి పని చేసుకుని రావాలంటే పాములు తేళ్లు లాంటి విష పురుగులు కరుస్తాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే ఈదుల పూస పెళ్ళిలో అన్ని దిక్కుల వీధిలైట్లు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనివెడల విష జ్వరాలతో ప్రజలకు ఏమైనా అయితే మున్సిపల్ అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనివెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి దుగ్గి లక్ష్మీనారాయణ. సభ్యులు బోయిని లక్ష్మణ్. పుట్ట సర్వేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.



## పురుగు మందుల వినియోగంపై అవగాహన



కమలాపూర్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : పురుగుల మందు పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమలాపూర్ మండలంలోని వంగపల్లి రైతువేదికలో బీసీఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా, నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ నిర్వహిస్తున్న బీసీఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు బీసీఐ ప్రాజెక్టు ఆవశ్యకతను, పురుగు మందుల విష ప్రభావం, వినియోగించే విధానం, పురుగు మందుల పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర సస్య రక్షణలో రసాయనేతర పద్ధతులు ముఖ్యంగా బయో కంట్రోల్ ఏజెంట్స్ గురించి రైతులకు డబ్ల్యూ డబ్ల్యూ ప్రతినిధి కంచం అనిల్ అవగాహన కల్పించారు. రైతులకు పురుగు మందు పిచికారిలో రక్షణ కల్పించే (పి .పి.ఈ) కిట్ లు (రక్షణ దుస్తులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పురుగు మందులు కొనేటప్పుడు రవాణా చేసేటప్పుడు పిచికారి చేసేటప్పుడు మందు పిచికారి చేసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ముందుగా పురుగుమందు కొనేటప్పుడు దుకాణదారుని దగ్గర నుంచి రసీదు తీసుకోవాలని అదేవిధంగా జాతీయస్థాయిలో పత్తి పంటకు ఆమోదం పొందిన మందులనే వాడాలన్నారు. రవాణా చేసేటప్పుడు ఆహార పదార్థాలతో కలిపి రవాణా చేయకూడదని సూచించారు. మందు పిచికారి చేసేటప్పుడు (పి.పి.ఈ ) కిట్ ధరించాలని పిచికారి చేసిన తర్వాత డబ్బాలను పూడ్చడం చేయాలన్నారు. పిచికారి చేసిన పరికరాలను జాగ్రత్తగా శుభ్రం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రెండు రకాల పురుగుల మందులను కలిపి వాడరాదని, దీనివల్ల పంట నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. పురుగుల మందుకు పురుగు నిరోధక శక్తిని పెంచుకొని మరింతగా పంటను ఆశిస్తుందన్నారు. క్రిమిసంహారక మందులు పిచికారి చేసేటప్పుడు రక్షణ దుస్తులు ధరించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని బీసీఐ ప్రతినిధులకు రైతులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈరబోయిన సతీష్, పంగిడిపల్లి, వంగపల్లి గ్రామా రైతులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ గామర్సకట్లఅనిల్ కుమార్



నెల్లికుదురు సెప్టెంబర్ 23 మేజర్(న్యూస్): మండల కేంద్రంలో నిప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకులుగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్గా పనిచేస్తున్న తనను జిల్లాకన్వీనర్ గా ఎంపిక చేయడంజరిగిందని అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా జాతీయ సేవా పథకం జిల్లా కన్వీనర్ గామర్సకట్ల అనిల్ కుమార్ ను నియమిస్తున్నట్లు కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.అనంతరం జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్ మాట్లాడుతూజిల్లా కన్వీనర్ గా ఎంపిక కావడం తన బాధ్యతను మరింతపెంచిందని అన్నారు . జిల్లావ్యాప్తంగాఉన్న ఎన్ఎస్ఎస్ యూనిట్ల బలోపేతానికి ,వాలంటీర్ల నమోదు ప్రక్రియలో,అధిక సంఖ్యలో సేవా కార్యక్రమాలు నిర్వహించేలా కృషి చేస్తాననిఅన్నారు. తన ఎంపికకు సహకరించిన యూనివర్సిటీ కోఆర్డినేటర్ నారాయణ కి,ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాసరెడ్డికి,అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల రూరల్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ రూపురేఖలు మారాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం కావడం జరుగుతుందని. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిగ మెజార్టీతో గెలిపించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి విడుదలైన 15 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులను శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేయడం జరిగింది. గ్రామ ప్రజలందరికీ సమక్షంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని అన్నారు. గ్రామాలలోని ప్రతి వార్డులోను ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకు రావడంతోపాటు, గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడం కోసం, అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి మట్టి రోడ్లతో బురద మయమైన గ్రామాలలు నేడు సి సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనచేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి దక్కే విధంగా చేసే బాధ్యత నాది అన్నారు. అలాగే ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్లుగా ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రైతులందరికీ 2 లక్షల రూపాయలు రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షాన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మలహలరావు.మండల సీనియర్ నాయకులు చాడా తిరుపతిరెడ్డి.పర్లం మల్లారెడ్డి. పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. పంచాయతీరాజ్ డివిజన్ అధికారి చంద్రనాయక్.మండల తహసిల్దార్ నాగరాజు.ఎంపీడీవో శ్రీనివాస్.మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి.సంబంధిత అధికారులు ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగు ప్రజల ఐక్యత కోసం

# ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహోన్నతుడు శ్రీరాములు



## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

## కమలాపూర్ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం

కమలాపూర్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : హైదరాబాదులోనీ తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించకుండా అలానే కొనసాగించాలని కమలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భూపతిరాజు ఆధ్వర్యంలో కమలాపూర్ తహసిల్దార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కమలాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొనిశెట్టి మునిందర్ మాట్లాడుతూ ఒకప్పుడు మద్రాసు రాష్ట్రంలో ఇబ్బందుల గురవుతూ,నానా అగచాట్లు పడుతున్న తెలుగు ప్రజలందరిని ఒక్కచోటికి చేర్చాలనే లక్ష్యంతో,తెలుగు ప్రజలందరికీ ఒక ప్రత్యేకమైన రాష్ట్రం కావాలనే పట్టుదలతో 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరు మార్చేందుకు సిద్ధపడటం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన వ్యక్తి కాదని,తెలుగు ప్రజలందరి ఐక్యత, క్షేమం కోసం పోరాడి అసువులు బాసిన మహామేధావి అని, అంతే కాకుండా భారత జాతీయ ఉద్యమంలో కూడా మహాత్మా గాంధీ తో పాటు పలు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు అని కొనియాడారు. 1985 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హైదరాబాదులో తెలుగు విశ్వవి ద్యాలయాన్ని నెలకొల్పాడని తదనంతరం పరిణామాల్లో ఆ విశ్వవిద్యాల యానికి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం జరిగిందని,విభజన అనంతర ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో కూడా తెలుగు విశ్వవిద్యాలయం శాఖలు కొనసాగుతు న్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవా లని పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని హెచ్చరించారు. ఒక మహానీయుని పేరు తొలగించేటప్పుడు వారి త్యాగనిరతిని,వారి పూర్వపరాలు పరిశీలించాలని అలా కాకుండా నచ్చని వ్యక్తుల పేర్లు తొలగించి, తనకు ఇష్టమైన వారి పేర్లు పెట్టడం మంచి సంప్రదాయం కాదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం సురవరం ప్రతాపరెడ్డి గారి పేరున వేరే సంస్థకు గాని లేదా నూతనంగా ఏర్పాటు చేసే మరో సంస్థకైనా పెట్టుకోవచ్చని ప్రతాప రెడ్డి గారి పై మాకు ఎలాంటి వ్యతిరేక భావన లేదని పేర్కొన్నారు.ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి శ్రీరాములు గారి పేరు కొనసాగించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులందరు ఉద్యమించక తప్పదని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో మండల సంఘం అధ్యక్షుడు భూపతి రాజు,పట్టణ ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షులు కొనిశెట్టి మునిందర్,వైశ్య సంఘం నాయకులు నూక సాంబ మూర్తి,భూపతి ప్రవీణ్,శివశంకర్,శింగి రికొండ యుగంధర్, దొంతుల నా గేశ్వరరావు, తోడుపునూరి జగదీశ్వర్, దోమకుంట్ల ఓం ప్రకాష్, మాడిశెట్టి ర మేష్, నంగునూరి సాగర్ బాబు,నూక వీరభద్రయ్య, రమేష్,కృష్ణమూర్తి, మా డిశెట్టి సంపత్,అల్లాడి వేణు,ఉప్పుల ఓం ప్రకాష్,గుండా రాజు, పాల్గొన్నారు.



## మల్టీ పర్పస్ వర్కర్ విధానంను రద్దు చేసి

# కనీస వేతనాలు అమలు చేయాలి

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి వినతి

చెన్నారావుపేట సెప్టెంబర్ 23 (సూర్య మేజర్ న్యూస్): మల్టీ పర్పస్ వర్కర్ విధానంను వెంటనే రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ అన్నారు. సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి వినతి పత్రంను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్నారని ఇప్పటివరకు పంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనాలుగాని పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యూటి గాని ఎటువంటి ప్రభుత్వ సౌకర్యాలకు నోచుకోలేదన్నారు. గత ప్రభుత్వం పిఆర్సి పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకురాకుండా విస్మరించిందన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల మెడకు ఉరితాడులా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు న్యాయం చేయాలని 51 వ జీవోను సవరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేస్తానని హామీ ఇచ్చారని కనీస వేతనాలు అమలు చేయాలని పిఆర్సి పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకోవాలని కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పంచాయతీ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బొక్కల శ్యామ్ కుమార్, గుండె ఐలయ్య, కన్నం యాకయ్య, జన్ను శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి



### ఎస్‌టియు ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ళ మధుసూదన్

గోవిందరావుపేట, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య): ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన ప్రారంభ రోజులలో చెప్పిన విధంగా ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరిచే దిశలో చర్యలు చేపడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఎస్ టి యు ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్ ప్రభుత్వాన్ని కోరారు. గోవిందరావుపేట మండలంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియను గోవిందరావుపేట మండల అధ్యక్షుడు బానోతు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉంటేనే తల్లిదండ్రులు పిల్లల్ని పంపించే




ఆలోచన చేస్తారు. కనుక ఇటీవల రాష్ట్ర అధికారులు విడుదల చేసిన హేతు వద్దీకరణ ఉత్తర్వులను ఉపసంహరించుకొని ముఖ్యమంత్రి మాటలను ఆచరణలో పెట్టే విధంగా విద్యాశాఖ అధికారులు కార్యాచరణ రూపొందించాలని కోరారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో పనిచేసే సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కూడా రాబోయే శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కు అందించే విధంగా ఎన్నికల కమిషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం చేసి ప్రతి ఉపాధ్యాయుడు ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలికి పోటీ చేసే అభ్యర్థికి ఓటు వేసే అవకాశాన్ని కలిగించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వము మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని గత కొన్ని సందర్భాలలో నిరూపించుకున్న విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఎదురవుతున్న అన్ని రకాల పెండింగ్ సమస్యలను పరిష్కరించి మరొక్కసారి ఈ ప్రభుత్వము ఉపాధ్యాయ, ఉద్యోగ పక్షపాతి ప్రభుత్వం అని నిరూపించుకోవాలని కోరినారు. ఈ సందర్భంగా గోవిందరావుపేట మండలంలో ఉన్న అన్ని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదును చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, తాడ్వాయి మండల అధ్యక్షుడు కందికరాజు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### ప్రయాణికుల రక్షణ మొదటి ప్రాధాన్యతగా ఉండాలి

### పసరా ఎస్ఐ అచ్చ కమలాకర్

గోవిందరావుపేట, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రయాణికులను తరలించే ప్రైవేట్ వాహనాలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పసర ఎస్సై అచ్చ కమలాకర్ సూచించారు. మండలంలోని పసర గ్రామంలో సోమవారం మండలంలోని ఆటో డ్రైవర్లు, యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆటోలకు గుర్తింపు నెంబర్లను అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 140 ఆటలు 22 టాటా మ్యాజిక్లు ఉండగా సోమవారం పస్రా పోలీస్ స్టేషన్ తరపున వారందరికీ స్టిక్కర్స్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ సూచనలతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రతి ఆటో డ్రైవర్ కి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. ప్రతి వాహనం ఇన్సూరెన్స్ చేసుకోవాలని, పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని సూచించారు. ప్రయాణికుల రక్షణ మొదటి బాధ్యతగా ఉండాలని కోరారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### డిసిసి వీవర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్

టేకుమట్ల సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్రంలోని పద్మశాలి కుటుంబ సభ్యులందరూ రుణపడి ఉంటారని డిసిసి వివర్ సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ అన్నారు.సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామంల్లోని చేనేత కార్మికుల ఆధ్వర్యంలో టేకుమట్ల యూనియన్ బ్యాంకు నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు డిజె సౌండ్స్ తో , బాణాసంచా కాలుస్తూ ర్యాలీ చేసి చేనేత సంబరాల కార్యక్రమం జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిసిసి వివర్ సెల్ అధ్యక్షులు ఆడెపు సంపత్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొద్ది రోజుల క్రితం చేనేత కార్మికులకు 30 కోట్ల రూపాయల రుణమాఫీ తో పాటు 290 కోట్ల రూపాయలు తిప్ప పథకం కింద మంజూరు చేయడం జరిగిందని, అంతేకాకుండా నేషనల్ హైండ్ లూమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనే సంస్థను ప్రారంభి దానికి శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ పేరును నామకరణం చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేసినట్లు డిసిసి వీవర్స్ సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ తెలిపారు . ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వంగ నరేష్, పోలు రమేష్,మచ్చగిరి సారయ్య, దుడం రాములు, కోమాకుల చిరంజీవి, పలవేణి సంపత్, బొద్దుల రాజు, పెంట రంజిత్ సహా చేనేత కార్మికులు, మహిళా చేనేత కార్మికు రాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

## ఇష్టపడి చదివి మీరు ఎంచుకున్న గోల్ రీచ్ కావాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య):రెడ్యాల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ లొ సామజిక అంశాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ తిరుపతి రావు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులకు నూతన చట్టాల గురించి, సైబర్ క్రైమ్,గంజాయి, తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు ర్యాగింగ్ ఇవిటీజింగ్ పోక్సో షీ టీమ్స్ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్



నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే



భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న




కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని అన్నారు.అనంతరం స్కూల్ విద్యార్థులకు డిఎస్పీ చేతుల మీదుగా వాలీబాల్, క్రికెట్ కిట్స్, క్యారం బోర్డు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సీఐ సరవయ్య, ఎస్ఐ దీపిక, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో శ్రీ వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ



కేసముద్రం,సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్యంలో మహబూబా బాద్ లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు నలమాస లాస్య శ్రీ, ఉట్కూరు సాక్షర, బీరెల్లి ఓం సాయి,గోవింద శ్రీవిద్య లు ప్రథమ,ద్వితీయ స్థానాలు,చిత్రలేఖనంలో దేవరాజు ఆనంద్, నిహారికలు ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యకాంతం గౌడ్ తెలిపారు. శనివారం హైదరాబాదు లోని ముచ్చింతల్ లో త్రిదండి చిన్న జీయర్ స్వామీజీ చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసా పత్రాలను,నగదు బహుమతిని స్వీకరించిన ట్లు యాకాంతం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థు లు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

### సిఐటియు మండల కార్యదర్శి జయరాజ్

### లేబర్ కోడ్ ప్రతుల దగ్ధం

కేసముద్రం,సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వ ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం అని సిఐటియు మండల కార్య దర్శి జల్లె జయరాజ్ అన్నారు.కేంద్ర ,రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలో నాలుగు లేబర్ కోడ్ ల ప్రతులను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. 2019లో వేతనాల కోడును,2020లో ఐ ఆర్ కోడు, ఓఎస్హెచ్ కోడ్ సామాజిక భద్రత కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిం దని,అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను చేర్చి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ,స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని ఆరోపించారు.కార్మికవర్గ హక్కులకు ఉరితాల్లుగా మారిన ఈ లేబర్ కోడ్ లను దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 23న బ్లాక్ డే పాటించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల నిర్ణయించాయని తెలిపారు.కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు,సమ్మె హక్కు,పని గంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు , ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులను భంగం కలిగించే ఈ నాలుగు లేబర్ కోడులు విరమించుకోవా లని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు




సుంచు శ్రావణ్ , లింగాడపు యాకయ్య , దుర్గం ఏసు,తాళ్ల వెంకన్న, దైద తిరుపతయ్య ,దుర్గం వెంకన్న,మైదం పవన్, తేళ్ల సంజీవ,వంతడుపుల లలిత, కొంగర కవిత, పోలేపాక యాకమ్మ , ఆకుల సందీప్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను, నరేష్, స్కావెంజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిక్షనరీ ల పంపణీ

పరకాల రూరల్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్:నడికూడ జిల్లా పరిషత్ ఉన్నత , పాఠశాలలో వాసవి క్లబ్, హనుమకొండ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా డిక్షనరీలు మరియు నోట్ బుక్లు పంపిణీ జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు. హను మంతరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ వాసవి క్లబ్, హనుమండ వారు జిల్లా పరిషత్ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు డిక్షనరీలు, నోట్బుక్స్ రూ. 5000/- ఐదు వేల విలువ గల పుస్తకాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, హన్మకొండ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ శ్రీనివాస్, జిల్లా కేబినెట్ ట్రెజరర్ పబ్బతి నాగభూషణం, రీజనల్ చైర్మన్ మాధంశెట్టి సంపత్, మాజీ ప్రెసిడెంట్ ఐత వెంకటేశ్వర్లు, సెక్రటరీ గౌరిశెట్టి శ్రీనివాస్, పాఠశాల విద్యాకమిటి (అమ్మ), ఆదర్శ పాఠశాల చైర్మన్ స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం దొంతుల శ్రీనివాస్,. సుమలత,.శ్రవణ్ కుమార్,. శ్రీనివాస్ రెడ్డి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదే కాకుండా పాఠశాలకు సరస్వతి విగ్రహాన్ని మరియు మినరల్ వాటర్ ప్యూరిఫైయర్ కూడా త్వరలో. పాఠశాలకు అందజేస్తామని వాసవి క్లబ్, హనుముకొండ వారు పాఠశాల విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది.

